ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 15.06.2026 సమయం:07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్లోవేకియా ప్రధానమంత్రి రాబర్ట్ ఫికోతో ఈరోజు ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు.

2. 52వ జీ-7 శిఖరాగ్ర సదస్సు ఈ రోజు ఫ్రాన్స్ లో ప్రారంభమవుతుంది.

3. దేశంలో అనేక చోట్ల నైరుతి ఋతు పవనాలు విస్తరించేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని వాతావరణ శాఖ తెలియచేసింది.

4. ఐసీసీ మహిళల టీ20 వరల్డ్ కప్ గ్రూప్-ఏ ప్రారంభ మ్యాచ్ లో భారత్ పాకిస్తాన్ ను 64 పరుగుల తేడాతో ఓడించింది.

-------------------------------

**PM – Slovakia**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు స్లోవేకియా రాజధాని బ్రాటిస్లావాలో ఆ దేశ ప్రధానమంత్రి రాబర్ట్ ఫికోతో చర్చలు జరపనున్నారు. స్లోవాక్ అధ్యక్షుడు పీటర్ పెల్లెగ్రినితో కూడా సమావేశం కానున్నారు. ఫ్రాన్స్‌లోని నీస్ నగర పర్యటన తొలి విడతను ముగించుకున్న అనంతరం, ప్రధానమంత్రి మోదీ రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం నిన్న రాత్రి బ్రాటిస్లావా చేరుకున్నారు. ఈ పర్యటన భారత్-స్లోవేకియా సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఇరు దేశాల మధ్య కొత్త సహకార మార్గాలను అన్వేషించడానికి ఒక మంచి అవకాశాన్ని కల్పిస్తుందని మోదీ అన్నారు. స్లోవేకియా అధ్యక్షుడు పీటర్ పెల్లెగ్రిని, ప్రధానమంత్రి రాబర్ట్ ఫికోలతో జరగబోయే సమావేశాల కోసం తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు మోదీ ఒక

సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. 1993లో స్లోవేకియాకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత ప్రధాని ఆ దేశంలో పర్యటించడం ఇదే తొలిసారి. గత ఏడాది ఏప్రిల్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్లోవేకియాలో జరిపిన అధికారిక పర్యటన, అలాగే ఈ ఏడాది ఫిబ్రవరిలో 'AI ఇంపాక్ట్ సమ్మిట్' కోసం స్లోవాక్ అధ్యక్షుడు పీటర్ పెల్లెగ్రిని భారతదేశాన్ని సందర్శించిన నేపథ్యంలో మోదీ ఈ పర్యటన చేపట్టారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఆటోమొబైల్ రైల్వే తయారీ రంగాలతో సహా వివిధ రంగాలలో స్లోవేకియాతో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో భారతదేశానికి ఉన్న నిబద్ధతను ఈ పర్యటన పునరుద్ఘాటిస్తుంది. బ్రాటిస్లావా చేరుకున్న వెంటనే మోదీకి ఘనస్వాగతం లభించిందని, సాంప్రదాయ స్లోవాక్ ఆతిథ్యం ఇచ్చారని ఆకాశవాణి ప్రతినిధి తెలియచేశారు. నిన్న రాత్రి బ్రాటిస్లావా చేరుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి స్లోవాక్ విదేశాంగ మంత్రి జురాజ్ బ్లానార్ స్వాగతం పలికారు. బ్రాటిస్లావాలో మోదీకి భారతీయ ప్రవాసులు స్వాగతం పలికారు. ప్రధానమంత్రి రాక సందర్భంగా లూచ్నికా ఎన్‌సెంబుల్‌కు చెందిన స్లోవాక్ సంగీతకారులు 'వందేమాతరం' గీతాన్ని ఆలపించారు. నరేంద్ర మోదీకి ఈ రోజు అధికారిక స్వాగత వేడుక నిర్వహించనున్నారు.

**NSD**

----------------------------

**NT PM NICE VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో విస్తృతమైన చర్చలు జరిపిన అనంతరం, భారత్-ఫ్రాన్స్ 'ప్రత్యేక అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని' మరింత బలోపేతం చేసే లక్ష్యంతో కూడిన వరుస కార్యక్రమాలలో పాల్గొని తన ఫ్రాన్స్ పర్యటనను ముగించారు. ఆవిష్కరణలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వ్యూహాత్మక సాంకేతికతలు, వాణిజ్యం ఇరు దేశాల ప్రజల మధ్య పరస్పర సంబంధాల వంటి అంశాలపై ఒక ప్రతిష్టాత్మక కార్యాచరణను ఇరు దేశాలు ఆవిష్కరించడంతో, ఈ పర్యటన ద్వైపాక్షిక సంబంధాలలో ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలిచింది. రాబోయే సంవత్సరాల్లో కీలకమైన అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలలో సహకారానికి మార్గదర్శకంగా నిలిచే 'భారత్-

ఫ్రాన్స్ ఇన్నోవేషన్ రోడ్‌మ్యాప్ 2030 ని ఆమోదించడం ఈ పర్యటనలో ఒక ప్రధాన మైలురాయి.

**S/B - PM MODI**

ఈ పర్యటన ద్వారా సాంకేతికత, ఆవిష్కరణలు ఆర్థిక సహకార రంగాలలో పలు కీలక ఫలితాలు వచ్చాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్టార్టప్‌లు, పరిశోధనలు, నైపుణ్యాభివృద్ధి ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థలలో పరస్పర సహకారానికి ఒక చట్రాన్ని అందించే 'భారత్-ఫ్రాన్స్ ఇన్నోవేషన్ రోడ్‌మ్యాప్ 2030'ను ఆమోదించడం ఇందులో అత్యంత ముఖ్యమైనది. ప్రధానమంత్రి మోదీ, అధ్యక్షుడు మాక్రాన్ కలిసి సంయుక్తంగా 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇది 120 కి పైగా భారతీయ స్టార్టప్‌లు, ప్రముఖ విద్యాసంస్థలు, పెట్టుబడిదారులు సాంకేతిక రంగ నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చింది. AI గవర్నెన్స్ పై ఒక ఉమ్మడి 'భారత్-ఫ్రాన్స్ AI వర్కింగ్ గ్రూప్' ఏర్పాటును ఇరు దేశాలు ప్రకటించాయి. అలాగే కీలక సాంకేతికతలు పటిష్టమైన సప్లయ్ చైన్ లపై దృష్టి సారించేందుకు 'ఆర్థిక భద్రతా చర్చల'ను ప్రారంభించాయి. రాబోయే ఐదేళ్లలో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్య సాధన కోసం ఒక 'ఉన్నత స్థాయి వార్షిక యంత్రాంగాన్ని' ఏర్పాటు చేయడానికి కూడా ఇరు దేశాలు అంగీకరించాయి. విదేశాంగ మంత్రిత్వ శాఖ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫ్రాన్స్ పర్యటన ఫలితాలు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో ఆయన జరిపిన చర్చల వివరాలపై నీస్ నగరంలో ఒక ప్రత్యేక విలేకరుల సమావేశాన్ని నిర్వహించింది.

**NSD**

-----------------------------

**REV. PM - G7**

52వ జీ7 సదస్సు ఈ రోజు ఫ్రాన్స్‌లోని ఎవియాన్ నగరంలో ప్రారంభం కానుంది. 3 రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు జీ7 సభ్య దేశాలైన కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, బ్రిటన్, అమెరికా యూరోపియన్ యూనియన్ ప్రతినిధులు హాజరవుతున్నారు. సభ్య దేశాలతో పాటు ఫ్రాన్స్ ఈ సదస్సుకు భారతదేశం, బ్రెజిల్, ఈజిప్ట్, కెన్యా, దక్షిణ కొరియా, ఖతార్, సౌదీ

అరేబియా, సిరియా, ఉక్రెయిన్  యూఏఈ లను 'అవుట్‌రీచ్ భాగస్వామ్య దేశాలు'గా ఆహ్వానించింది. జీ7 సదస్సులో భారతదేశం ఒక 'భాగస్వామ్య దేశం'గా పాల్గొనడం ఇది 13వ సారి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు జరిగే అవుట్‌రీచ్ సెషన్లలో పాల్గొంటారు. జీ7 సదస్సులో ప్రధాని మోదీ భాగస్వామ్యం అంతర్జాతీయ భౌగోళిక రాజకీయాలలో భారతదేశం పోషిస్తున్న కీలక పాత్రను చెబుతుంది.

**NSD**

----------------------------

**Noida International Airport**

ఉత్తరప్రదేశ్‌లోని గౌతమ్ బుద్ధ నగర్ జిల్లా జేవార్‌లో నిర్మించిన నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం నుండి వాణిజ్య విమాన సేవలు ఈ ఉదయం ప్రారంభం కానున్నాయి. ఇండిగో ఎయిర్‌లైన్స్‌కు చెందిన మొదటి విమానం ఉదయం 7:05 గంటలకు లక్నో నుండి బయలుదేరి, ఉదయం 8:05 గంటలకు నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకునేలా షెడ్యూల్ చేయబడింది. దీనిని అనుసరిస్తూ, నోయిడా నుండి బెంగళూరుకు మొదటి సాధారణ వాణిజ్య విమాన సర్వీసు కూడా ప్రారంభం కానుంది. జేవార్ విమానాశ్రయం నుండి లక్నోకు బయలుదేరే మొదటి విమానం ఉదయం సమయానికి టేకాఫ్ కానుంది. ఈ తొలి విమానంలో జేవార్ ఎమ్మెల్యే ధీరేంద్ర సింగ్‌తో పాటు 20 మంది మహిళలతో కలిపి మొత్తం 172 మంది రైతులు ప్రయాణించనున్నారు.

**NSD**

----------------------------

**NEET UG**

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే 'నీట్ యూజీ'  పునర్-పరీక్ష (రీ-ఎగ్జామినేషన్) అడ్మిట్ కార్డులను విడుదల చేసింది. అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డులను ఎన్‌టీఏ అధికారిక వెబ్‌సైట్ neet.nta.nic.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ పునర్-పరీక్ష ఈ నెల 21వ తేదీన మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:15 గంటల వరకు జరగనుంది.

**NSD**

-----------------------------

**CID**

పార్టీ ఎమ్మెల్యేల సంతకాల ఫోర్జరీ కేసులో ప్రమేయం ఉన్నట్లు వచ్చిన ఆరోపణలపై క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ బెనర్జీని తొమ్మిది గంటల పాటు విచారించింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, నిన్న భవానీ భవన్‌లో తృణమూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే కునాల్ ఘోష్ అభిషేక్ బెనర్జీలను ఈ దర్యాప్తు సంస్థ ముఖాముఖి కూర్చోబెట్టి విచారించింది.

**NSD**

-----------------------------

**IMD-WEATHER**

రాబోయే ఆరు నుండి ఏడు రోజులలో ఉప-హిమాలయ పశ్చిమ బెంగాల్, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, అస్సాం మేఘాలయ ప్రాంతాలలో అక్కడక్కడా భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ రోజు ఈశాన్య భారతదేశం పశ్చిమ బెంగాల్‌లోని కొన్ని ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తాయి. రాబోయే నాలుగు నుండి ఐదు రోజుల్లో నైరుతి రుతుపవనాలు మహారాష్ట్రలోని మరికొన్ని ప్రాంతాలు, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, జార్ఖండ్, బీహార్ దక్షిణ ఛత్తీస్‌గఢ్‌లలోని కొన్ని ప్రాంతాలకు మరింత ముందుకు సాగడానికి అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

-----------------------------

**FIFA WORLD CUP**

నిన్న హ్యూస్టన్‌లో జరిగిన ఫీఫా ప్రపంచకప్ 2026 గ్రూప్ మ్యాచ్‌లో జర్మనీ జట్టు టోర్నమెంట్‌లో అరంగేట్రం చేసిన కురకావ్ ను 7-1 తేడాతో చిత్తు చేసి తమ ప్రచారాన్ని ఘనంగా ప్రారంభించింది. మరో మ్యాచ్‌లో, టెక్సాస్‌లోని డల్లాస్ స్టేడియంలో జరిగిన గ్రూప్-ఎఫ్ ఓపెనర్‌లో జపాన్ నెదర్లాండ్స్ జట్ల మధ్య జరిగిన ఉత్కంఠభరిత పోరు 2-2తో డ్రాగా

ముగిసింది. ఈ రోజు గ్రూప్-ఎఫ్ మ్యాచ్‌లో ట్యునీషియా స్వీడన్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం ఉదయం 7:30 గంటలకు ప్రారంభం కానుంది. మరో మ్యాచ్‌లో, స్పెయిన్ జట్టు కేప్ వర్డే తో తలపడనుంది.

**NSD**

----------------------------

**WOMENS T20 WC CRICKET**

గత రాత్రి బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ గ్రూప్-ఎ తొలి మ్యాచ్‌లో భారత్ 64 పరుగుల తేడాతో సాంప్రదాయ ప్రత్యర్థి పాకిస్తాన్‌ను ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్, పాకిస్తాన్‌కు 171 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. అనంతరం లక్ష్య చేధనలో పాకిస్తాన్ జట్టు 17 ఓవర్లలో 106 పరుగులకే ఆలౌట్ అయింది.

**NSD**

----------------------------

**PM – Slovakia**

Prime Minister Narendra Modi will hold talks with his Slovak counterpart Robert Fico in Bratislava, the capital of Slovakia today.He will also meet Slovak President Peter Pellegrini. Prime Minister Modi arrived in Bratislava last night on a two-day official visit to Slovakia, after completing the first leg of his visit to Nice in France. Mr Modi said that this visit provides an opportunity to deepen India-Slovakia relations and explore new avenues of cooperation between the two countries. In a social media post, Mr Modi also said that he is looking forward to productive meetings with Slovakia's President Peter Pellegrini and Prime Minister Robert Fico. This is the first-ever visit by an Indian Prime Minister to Slovakia since its Independence in 1993. The visit by Mr Modi follows President Droupadi Murmu's State Visit to Slovakia in April last year and Slovak President Peter Pellegrini's visit to India for the AI Impact Summit in February this year. The visit reaffirm India's commitment towards strengthening its bilateral relationship with Slovakia in various sectors, including trade, investment, automobile and railway manufacturing. Our correspondent reports that upon his arrival in Bratislava, Mr Modi was given a warm welcome and accorded a traditional Slovak hospitality. "Prime Minister Narendra Modi was received by Slovak Foreign Minister Juraj Blanár upon his arrival in Bratislava last night. The

Prime Minister arrived in the Slovak capital on the first ever visit by an Indian Prime Minister to the Slovak Republic. Members of the Indian diaspora gathered in Bratislava welcomed him with slogans upon his arrival. Slovak musicians of the Lúčnica Ensemble performed Vande Mataram on the Prime Minister's arrival. Shri Narendra Modi will be accorded a ceremonial welcome today.

**NT PM NICE VISIT**

Prime Minister Narendra Modi concluded his visit to Nice, France, today after holding extensive discussions with French President Emmanuel Macron and participating in a series of engagements aimed at deepening the India-France Special Global Strategic Partnership. The visit marked a significant step forward in bilateral ties, with both countries unveiling an ambitious agenda centred on innovation, artificial intelligence, strategic technologies, trade and people-to-people exchanges. A major highlight of the visit was the adoption of the India-France Innovation Roadmap 2030, which will guide cooperation in critical and emerging technologies over the coming years. The visit witnessed several important outcomes across technology, innovation and economic cooperation. The most significant was the adoption of the India-France Innovation Roadmap 2030, providing a framework for collaboration in artificial intelligence, startups, research, skilling and innovation ecosystems. Prime Minister Modi and President Macron also jointly inaugurated Bharat Innovates, bringing together more than 120 Indian startups, leading academic institutions, investors and technology leaders. The two countries announced the creation of a Joint India-France AI Working Group on AI governance, launched an Economic Security Dialogue focusing on critical technologies and resilient supply chains, and agreed to establish a High-Level Annual Mechanism to pursue the goal of doubling bilateral trade over the next five years.

The Ministry of External Affairs conducted a Special Briefing in Nice on the outcomes of Prime Minister Narendra Modi’s visit to France and his discussions with French President Emmanuel Macron. Foreign Secretary Vikram Misri described the India-France Innovation Roadmap 2030 as a key outcome of the visit.

**REV. PM - G7:** The 52nd G7 Summit will begin today at Evian in France. The 3-day event are being attended by G7 members - Canada, France, Germany, Italy, Japan, UK, US and European Union. In addition to the members, France has invited India, Brazil, Egypt, Kenya, South Korea, Qatar, Saudi Arabia, Syria, Ukraine, and UAE as 'outreach partner countries'. This will be the 13th time that India will participate in the G7 summit as a 'partner country'. Prime Minister Narendra Modi will participate in Outreach Sessions tomorrow. PM Modi's participation in the G7 Summit underscores India's important role in global geopolitics.

**Noida International Airport**

Commercial flight services from the Noida International Airport, located at Jewar in Gautam Buddh Nagar of Uttar Pradesh will begin this morning. The first flight from Indigo Airlines will depart from Lucknow at 7:05 am and is scheduled to arrive at the Noida International Airport at 8:05 am. Following this, the first regular commercial flight from Noida to Bengaluru will also commence operations. The first flight from Jewar Airport to lucknow will take off at 8 am. This flight will depart for Lucknow. Jewar MLA Dhirendra Singh will be accompanied by 172 farmers including 20 women on the first flight.

**NEET UG**

The National Testing Agency (NTA) has released the admit cards for the NEET UG re-examination for admission to undergraduate medical education. Candidates can download their admit cards from NTA's official website, neet.nta.nic.in. The Re-examination is scheduled to be held on 21st of this month, from 2 PM to 5:15 PM.

**CID**

The Criminal Investigation Department interrogated Trinamool Congress MP Abhishek Banerjee for over nine hours for his alleged involvement in the signature forgery case of party MLAs. According to sources, the agency interrogated yesterday Trinamool Congress MLA Kunal Ghosh and Abhishek Banerjee face-to-face at Bhabani Bhawan.

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast isolated heavy to very heavy rainfall over Sub-Himalayan West Bengal, Sikkim, Arunachal Pradesh

and Assam, Meghalaya during next six to seven days. According to IMD, parts of North East India and West Bengal will witness heavy rainfall today.IMD said that conditions are favourable for further advance of southwest monsoon into more parts of Maharashtra, some parts of Karnataka, Telangana, Andhra Pradesh, West Bengal, Odisha, Jharkhand, Bihar and South Chhattisgarh during next four to five days.

The Weather Agency has issued an orange colour warning for thundersquall conditions over Rajasthan, East Uttar Pradesh, Odisha and West Madhya Pradesh today. The Met Department further predicted thunderstorm accompanied by lightning and gusty winds over Delhi, Haryana, Chandigarh, Punjab, Himachal Pradeh and Uttarakhand today. Similar weather conditions are expected over Bihar, Jammu and Kashmir, Jharkhand, Madhya Maharashtra, Tamil Nadu Puducherry, Karaikal, and Andaman and Nicobar Islands.

**FIFA WORLD CUP**

Germany thrashed debutants Curacao 7-1 in their FIFA World Cup 2026 campaign opener in Houston yesterday. Japan and the Netherlands played out an exciting 2-2 draw in their Group F opener match at Dallas Stadium, Texas.Today, Tunisia and Sweden will square off in Group F match at the Monterrey Stadium in Mexico. It is scheduled to kick off at 7:30 a.m. IST (Indian Standard Time). In other event for today, Spain will play against Cabo Verde in their Group H match at the Atlanta Stadium in the United States. The game will start at 9:30 PM IST.

**WOMENS T20 WC CRICKET**

In ICC Women's T20 World Cup opener, India defeated Pakistan by 64 runs in Group A match at Edgbaston in Birmingham last night. India set a target of 171 runs for arch rivals Pakistan. In reply Pakistan were all out with 106 runs in 17 overs.